క్లుప్తంగా

అధికారుల నిర్లక్ష్యమే కారణం

నల్లగొండ టూటౌన్: ఇద్దరు విద్యార్థులు స్కూల్ బస్‌ల కింద పడి చనిపోవడానికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ జయేందర్ అన్నారు. నల్లగొండ పట్టణంలోని ఏబీవీపీ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దవూర, నల్లగొండలో స్కూల్ బస్‌ల కింద పడి చిన్నారులు చనిపోవడం బాధాకరమన్నారు. జిల్లాలో రెండు ఘటనలు చోటుచేసుకున్నా విద్యాశాఖ, రోడ్డు రవాణా శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. భద్రతా ప్రమాణాలు పాటించకుండా కొన్ని పాఠశాల భవనాలు, వసతి గృహాలు ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాయని, అధికారులు వాటిని తనిఖీ చేయాలన్నారు.ఈ సమావేశంలో ఏబీవీపీ నాయకులు శంకర్, శివ, పరమేష్ పాల్గొన్నారు.

శ్రీనివాసాచారికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

చండూరు : బోధన రంగంలో విశిష్ట సేవలు అందించినందుకు చండూరు పట్టణానికి చెందిన తెలుగు అధ్యాపకుడు డాక్టర్ ఇడికోజు శ్రీనివాసాచారిని శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు-2025కు ఎంపిక చేశారు. ఈ అవార్డును శ్రీనివాసాచారికి సెప్టెంబర్ 25న హైదరాబాద్‌లోని భాస్కర ఆడిటోరియం, బిర్లా ప్లానిటోరియం లక్డీకాపూల్‌లో అందించనున్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

మునుగోడు: రీజినల్ రింగ్ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు మద్దతుగా బీజేపీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో చేపట్టిన ధర్నాకు తరలివెళ్లకుండా మునుగోడు మండలంలోని బీజేపీ నాయకులను ఆదివారం తెల్లవారుజామున పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్టయినవారిలో బీజేపీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య, మాదగోని నరేందర్‌గౌడ్, కర్నాటి లింగయ్య, నీరుడు రాజారాం, అక్కెనపల్లి సతీష్, పందుల యాదయ్య, స్వామి, వెంకటేశ్వర్లు, శ్రీరామ్, నాగేందర్ తదితరులు ఉన్నారు.

జిల్లా కిశోర్ అరెస్ట్

మర్రిగూడ : రీజినల్ రింగ్‌రోడ్డు బాధిత సంఘం నాయకుడు జిల్లా కిశోర్‌ను మర్రిగూడ పోలీసులు ఆదివారం అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత అలైన్‌మెంట్ ప్రకారం రీజినల్ రింగ్ రోడ్డు నిర్మించాలన్నారు.

గట్టుప్పల్ : రీజనల్ రింగ్ రోడ్డు భూ నిర్వాసితులు హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసేందుకు వెళ్తారనే సమాచారంతో గట్టుప్పల్ పోలీసులు ఆదివారం వారిని ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌లో ఉంచారు. అరెస్టయిన వారిలో పలువురు రైతులు ఉన్నారు.

ఆకతాయిలకు పోలీసుల కౌన్సిలింగ్

నల్లగొండ: ఇటీవల నల్లగొండ పట్టణంలో వాహనదారులను అసౌకర్యానికి గురిచేస్తున్న ఆకతాయిలను గుర్తించి ఆదివారం నల్లగొండ టూటౌన్ ఎస్ఐ సైదులు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకున్న అనంతరం వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపరాదని, ర్యాష్ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. బైక్ స్టంట్స్, డేంజర్ డ్రైవింగ్ చేస్తే కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు. మైనర్లకు వారి తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదన్నారు. విద్యార్థులకు ఒకసారి కేసు నమోదైతే వారి భవిష్యత్ నాశనమవుతుందని గుర్తుంచుకోవాలని తెలిపారు.

సోలార్ పవర్ జనరేషన్ కమిటీ ఎన్నిక


వెంకటగోపాల్‌రెడ్డి, అధ్యక్షుడు


పృథ్వీధర్‌రెడ్డి, కార్యదర్శి

నార్కట్‌పల్లి : సోలార్ పవర్ జనరేషన్ అసోసియేషన్ జిల్లా కమిటీని ఆదివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా నార్కట్‌పల్లి మండలం ఏనుగులదోరి గ్రామానికి చెందిన రేగట్టె వెంకటగోపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శిగా కోమటిరెడ్డి పృథ్వీధర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

పూర్వ విద్యార్థుల సహాయం

కనగల్: మండల పరిధిలోని చర్లగౌరారం గ్రామానికి చెందిన కోరే రాధాకృష్ణ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలిసిన చర్లగౌరారం ఉన్నత పాఠశాల 1995-96 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆదివారం చర్లగౌరారంలో మృతుడి భార్య శ్రావణిని పరామర్శించి రూ.25వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో డి.కరుణాకర్‌రెడ్డి, బిక్షపాటి మోహన్ రెడ్డి, ఉమారాణి, కదిరె శ్రీశైలం, వెంకటయ్య, వెంకన్న, నరసింహ చంద్రమౌళి, అజయ్, రమేష్ పాల్గొన్నారు.


నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు

నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లో ఆదివారం బతుకమ్మ సంబరాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలను పేర్చి అందంగా బతుకమ్మలను తయారు చేసి వీధుల్లో ఒక్కచోట చేర్చి ఆడి పాడారు. అనంతరం చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


నకిరేకల్ : బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం


నల్లగొండ : టీటీ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


నల్లగొండ పట్టణంలోని రవీంద్ర నగర్‌లో..


నల్లగొండ పట్టణంలోని మానస రెసిడెన్సీలో..


నల్లగొండ : రామాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


నల్లగొండ పట్టణంలోని బీట్ మార్కెట్ రామకోటి ఆలయంలో..


నల్లగొండ పట్టణంలోని అలకాపురి కాలనీలో..


నల్లగొండ పట్టణంలోని లక్ష్మీబాలాజీ కాలనీలో..


తిప్పర్తి: బతుకమ్మ ఆడుతున్న మహిళలు


నల్లగొండ పట్టణంలోని శాంతినగర్‌లో..



నార్కట్‌పల్లి : బతుకమ్మలతో మహిళలు, యువతులు


నల్లగొండలో ..


కంచర్ల టవర్స్‌లో..


మునుగోడు : మార్కండేయస్వామి ఆలయ ఆవరణలో..


శాలిగౌరారం : బతుకమ్మలను తీసుకెళ్తున్న మహిళలు


నార్కట్‌పల్లి : ఏనుగులదోరిలో..


వెలిమినేడులో బతుకమ్మతో మాజీ ఎంపీటీసీ స్వరూప


నాంపల్లి : బతుకమ్మల వద్ద మహిళలు


కట్టంగూర్ : బతుకమ్మ ఆడుతున్న మహిళలు


కేతేపల్లి: ఇనుపాములలో బతుకమ్మల వద్ద మహిళలు, చిన్నారులు

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చిట్యాల: చిట్యాల పట్టణంలోని ఆటోనగర్‌తోపాటు నేరడ, ఉరుమడ్ల, ఎలికట్టె, తాళ్లవెల్లెంల గ్రామాల్లో సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు నల్లగొండ రూరల్ ఏడీఈ బాల్యనాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. చిట్యాల పట్టణంలో 33 కేవీ లైన్ మరమ్మతులు కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలివేయనున్నామని పేర్కొన్నారు.

మలిదశ ఉద్యమకారుడు యాదగిరి మృతి

నార్కట్‌పల్లి: మండల కేంద్రానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మట్టిపల్లి యాదగిరి(45) శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం యాదగిరి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మట్టిపల్లి యాదగిరి మృతదేహానికి బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, వివిధ పార్టీల నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

గట్టుప్పల్ : ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ డిమాండ్ చేశారు. గట్టుప్పల్ మండల పరిధిలోని వెల్మకన్నె గ్రామంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వృద్ధులకు, వితంతులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రూ.2000 పెన్షన్ నుంచి రూ.4000 లకు పింఛన్ పెంచాలన్నారు. వికలాంగుల పెన్షన్ రూ.4000 నుంచి రూ.6000 లకు పెంచాలన్నారు. భీమనపల్లి శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో శంకర్, చిన్న సైదులు, నర్సింహ, పెంటయ్య, రాములు, మల్లయ్య, సత్తయ్య, లింగయ్య, లచ్చయ్య, యాదయ్య పాల్గొన్నారు.

అన్నప్రసాద వితరణ

నకిరేకల్ : వాసవి క్లబ్, వాసవి కపుల్స్, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో దాతల సహకారంతో ఆదివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. క్లబ్ ఇంటర్నేషనల్ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ గజ్జల రామకృష్ణ, ప్రోగాం కోఆర్డినేటర్ దేవర శెట్టి శ్రీనివాసులు, జోన్ చైర్మన్ గుండా నరేందర్, ఆయా క్లబ్‌ల అధ్యక్షులు గుడిపాటి రవి, కందగట్ల శ్వేత, తేలుకుంట్ల రాజు తదితరులు పాల్గొన్నారు..

హైమాస్ట్ లైట్లు ప్రారంభం

శాలిగౌరారం: మండలంలోని ఆకారం గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ చొరవతో ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.35 లక్షల వ్యయంతో మండలంలోని 24 గ్రామపంచాయతీల్లో 26 హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చేయూత.. బడులకు కొత్త కళ

- సర్కారు పాఠశాలల అభివృద్ధికి ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఆర్థికసాయం
- సొంత ఖర్చుతో స్కూళ్లలో మౌలిక వసతులు ఏర్పాటు
- టెన్త్ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత

మునుగోడు: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆర్థిక చేయూతతో నియోజకవర్గంలో మునుగోడు, మర్రిగూడ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తుండడంతో వాటికి కొత్త కళ వస్తోంది. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎమ్మెల్యే తన సొంత డబ్బులు ఖర్చు చేసి మౌలిక వసతులు కల్పిస్తున్నారు. ఇప్పటికే మునుగోడు, మర్రిగూడలో కొన్ని పాఠశాలలకు కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే వాటిని తీరుస్తానని ఎమ్మెల్యే తన పర్యటనల్లో హామీ ఇస్తుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మునుగోడు మండలంలో..

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మునుగోడు మండలం కొంపల్లి ఉన్నత పాఠశాలలో రెండేళ్ల క్రితం రూ.30 లక్షలతో అదనపు తరగతి గదుల నిర్మించారు. రెండు నెలల క్రితం పలివెల గ్రామానికి మార్నింగ్ వాక్ వెళ్లిన ఎమ్మెల్యే.. ఉన్నత పాఠశాలను పరిశీలించగా విద్యార్థులు కూర్చునేందుకు బెంచీలు లేకపోవడంతో రూ.7 లక్షలతో డెస్క్ బెంచీలను కొని అందించారు. పులిపలుపుల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు, మునుగోడులోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు సులభంగా పాఠాలు వినేందుకు డిజిటల్ స్క్రీన్‌లు అందించారు.


పలివెల పాఠశాలలో డెస్క్ బెంచీలపై కూర్చుని పాఠాలు వింటున్న విద్యార్థులు

మర్రిగూడలో..

మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల పరిశీలనకు వెళ్లిన ఎమ్మెల్యేకు ఆ పాఠశాల విద్యార్థినులు తమకు సౌకర్యాలు సరిగా లేవని చెప్పారు. దీంతో తన తల్లి సుశీలమ్మ ఫౌండేషన్ నిధులు రూ.1.25 కోట్లు ఖర్చుచేసి అదనపు తరగతి గదులు, ప్రహరీ నిర్మాణం, మరుగుదొడ్లు, స్నానపు గదులు, ఇతర సౌకర్యాలు కల్పించారు.

ప్రతిభగల విద్యార్థులకు అండగా..

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు ప్రతిభగల విద్యార్థులు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అండగా నిలుస్తున్నారు. గత ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన నియోజకవర్గంలోని 88 పాఠశాలల విద్యార్థులకు రూ.15 లక్షల నగదు బహుమతులు అందించారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. తన సొంత డబ్బులు ఖర్చుచేసి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌ఓసీ అందజేత

కేతేపల్లి: మండల కేంద్రానికి చెందిన దేశగాని విఘ్నేశ్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి ముందస్తుగా మంజూరైన రూ.2.70 లక్షల ఎల్‌ఓసీ పత్రాన్ని ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వేముల వీరేశం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.పరుషయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్, జటంగి వెంకటనర్సయ్యయాదవ్, బీరం జాన్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.


ఎల్‌ఓసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

నల్లగొండ: కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆదివారం నల్లగొండలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు పొట్టబత్తుల సత్యనారాయణ, కర్నాటి యాదగిరి, పున్న రవీందర్, రాపోలు సతీష్, మిరియాల వెంకటేశం, గంజి మురళీధర్, దండంపల్లి సత్తయ్య, గంజి నాగరాజు, మూడా వేణు, పున్న రమేష్, పసునూరి యోగానందం, గంజి రమేష్, కర్నాటి శ్రీరంగం పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్: కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఆదివారం నల్లగొండ పట్టణంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి దండెంపల్లి సత్తయ్య, కర్నాటి శ్రీరంగం, గంజి నాగరాజు, మిర్యాల శ్రీవాణి, వనం రాములు, కర్నాటి యాదగిరి, గంజి భిక్షమయ్య, పసునూరి యోగానందం, సురపల్లి భద్రయ్య, గంజి రాజేష్, మిరియాల నాగరాజు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ..

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆదివారం నల్లగొండలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, వంగూరు నారాయణ యాదవ్, పుట్ట వెంకన్న గౌడ్, నాగరాజ్ గౌడ్, గంజి భిక్షమయ్య, జెల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోపా ఆధ్వర్యంలో..

రామగిరి(నల్లగొండ): పద్మశాలి అఫీషియల్స్ ప్రొఫెసల్ అసోసియేషన్ (పోపా) నల్లగొండ జిల్లా, భృగు వంశీ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నల్లగొండ పట్టణంలోని ఎస్‌పీటీ మార్కెట్‌లో గల పోపా కార్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పోపా కార్యవర్గ సభ్యులు పాపని వెంకటేశ్వర్లు, పున్నమి అంజయ్య, మద్దూరి శ్రీహరి, చిటుప్రోలు యాదగిరి, జెల్లా పుల్లయ్య, పున్న రవీందర్, పున్న చండికేశ్వర్, పున్న సోమనాథ్, రాపోలు వెంకటేశ్వర్లు, గంజి రాంప్రసాద్, భీమనపల్లి వెంకన్న పాల్గొన్నారు.


నల్లగొండ: కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు


నల్లగొండ టౌన్: కొండా లక్ష్మణ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

చండూరు పట్టణంలో..

చండూరు : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని ఆదివారం చండూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పద్మశాలి సంఘం చండూరు పట్టణ అధ్యక్షుడు గుర్రం భిక్షమయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. కోడి గిరిబాబు, కోమటి వీరేశం, రావిరాల నగేష్, పున్న ధర్మేందర్, గంజి శ్రీను, జూలూరి శ్రీనివాసులు, చిటిప్రోలు వెంకటేశం, రావిరాల శ్రీను, గోపయ్య, ఓంకారం, సత్తయ్య, సుధాకర్, వీరేశం, ప్రభాకర్, కృష్ణ, అశోక్, జగదీష్, గంగాధర్, భిక్షం, మనికుమార్, అశోక్, నందు, రవి, కిరణ్ పాల్గొన్నారు.

మర్రిగూడ : కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతిని ఆదివారం మండలంలోని శివన్నగూడెం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చెరుకు లింగంగౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రావుల వెంకటేష్‌గౌడ్, మాకం చంద్రశేఖర్, శ్రీనివాస్‌గౌడ్, గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గట్టుప్పల్ : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని గట్టుప్పల్ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అవ్వారు శ్రీనివాస్, పున్న కిశోర్, జెల్ల అంజయ్య, చిలుకూరి అంజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


చండూరు : కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


నల్లగొండ పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పోపా సభ్యులు


మర్రిగూడ : నివాళులర్పిస్తున్న నాయకులు


గట్టుప్పల్‌లో..